RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి48 పేజీలు 04 శనివారం 02 ఆగస్ట్ 2025



## ప్రభుత్వానికి కాళేశ్వరం కమిషన్ ఫైనల్ రిపోర్ట్

మన సాక్షి గొంతుక డెస్క్ కాళేశ్వరం ప్రాజెక్టులోని బరాజ్‌ల నిర్మాణంలో సాంకేతిక లోపాలు, అవినీతిపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ (పీసీ ఘోష్) కమిషన్ సమర్పించిన నివేదికపై అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, న్యాయశాఖ కార్యదర్శి రెండ్ల తిరుపతిని కమిటీలో సభ్యులుగా నియమించింది.నివేదికను అధ్యయనం చేసి.. దాని సారాంశం (జిస్ట్) సిద్ధం చేసే బాధ్యతను ఈ కమిటీకి అప్పగించింది. ఈ కమిటీ నివేదిక ఆధారంగా తీసుకోవాల్సిన చర్యలను ఖరారు చేసేందుకు త్రిసభ్య కమిటీని నియమించింది. ఈ నెల 4వ తేదీన ఈ నివేదికపై చర్చించడానికి సింగిల్ పాయింట్ ఎజెండాతో మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు.

## భౌతికశాస్త్ర నియమాలకు సవాలు విసిరిన మస్క్

మన సాక్షి గొంతుక డెస్క్ ఎలాన్ మస్క్ ఆవిష్కరించిన యుద్ధ విమానం యూఎఫ్ఓ ఫైటర్.. ఇప్పటి వరకు ఉన్న అన్ని విమానాలకంటే భిన్నంగా, ప్రత్యేకంగా ఉంటుంది. ఈ జెట్ చాలా వేగంగా ప్రయాణించగలదు. అంతే కాకుండా.. అసాధ్యమైన విన్యాసాలు చేయగలదని, ఆకాశంలో నిశ్శబ్దంగా పనిచేయగలదని మస్క్ వెల్లడించారు.మస్క్ ఆవిష్కరించిన కొత్త యూఎఫ్ఓ ఫైటర్.. ఎంతోమంది నిపుణులను సైతం ఆశ్చర్యపరిచింది. కొందరు ఈఫైటర్ జెట్ మీద కొంత సందేహాస్పదంగానే ఉన్నారు. ఇది టెక్నాలజీనా? లేక దార్శనిక భావననా? అని అనుకుంటున్నారు. అయితే మస్క్ కొత్త ఆవిష్కరణ ఓ సరికొత్త విప్లవానికి నాంది పలకనుంది. లేటెస్ట్ ఏరోస్పేస్ టెక్నాలజీ మానవాళి భవిష్యత్తుకు దోహదపడుతుందని పలువురు చెబుతున్నారు. అయితే మస్క్ యూఎఫ్ఓ ఫైటర్ గురించి చాలా విషయాలు తెలియాల్సి ఉంది.






## హైడ్రా దూకుడు..

మన సాక్షి గొంతుక డెస్క్ బోరబండ హైటెన్షన్ రోడ్ విస్తరణ పనులపై కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించారు. నాలాల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని, మురుగు నీరు వరద నీటిలో కలిసిపోకుండా కిందకి పోవేలా వ్యవస్థను నిర్మించాలని సూచించారు. అలానే బోరబండను అల్లాపూర్‌తో కలుపుతూ సాగే నాలాను విస్తరించాలని తెలిపారు. పద్మావతి నగర్ వద్ద ఆక్రమణలపై స్థానికుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించిన కమిషనర్, అనధికారంగా నిర్మించిన షెడ్డులను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## తోక తిప్పితే కట్ చేస్తా..

మన సాక్షి గొంతుక డెస్క్ వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.క్షణం కూడా ఆలోచించకుండా తోక కత్తిరిస్తానని మండిపడ్డారు. మహిళా ఎమ్మెల్యేలపైనా దూషణలకు దిగుతున్నారు. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి. నాయకుడే రెచ్చగొడితే.. కింది స్థాయి నేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడతారు. ఇకనైనా బుద్ధి తెచ్చుకొని మారాలి' అని సీఎం చంద్రబాబు హితవు పలికారు.





## బనకచర్లపై లోకేష్‌కు హరీష్ రావు సవాల్

మన సాక్షి గొంతుక డెస్క్ బనకచర ప్రాజెక్టు విషయంలో రేవంత్ రెడ్డి పెదవులు మూసుకోవడం వల్ల చంద్రబాబు ఆడిందే ఆట, పాడిందే పాట అన్నట్లు పరిస్థితి మారుతోందని మాజీ హరీశ్రావు విమర్శించారు.లోపాయికార ఒప్పందం చేసుకొని ప్రాజెక్టు కోసం రేవంత్ రెడ్డి సహకరిస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీలో పవర్ ఉంది అని లోకేష్ ప్రాజెక్టు కట్టి తీరుతమంటూ మాట్లాడుతున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు.

## ప్రజాప్రతినిధి మాట్లాడాల్సిన మాటలా?

మన సాక్షి గొంతుక డెస్క్ సీఎం చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచంద్ర రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెంప చెళ్లుమనిపించాలనిపిస్తుందా?" ఇది ప్రజాప్రతినిధి మాట్లాడాల్సిన మాటలా? అంటూ ప్రశ్నించారు.ముఖ్యమంత్రి పదవిలో ఉండి విలేఖరులపై ఇలా మాట్లాడడం సబబా? అని అడిగారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు.





## ఉచిత విద్యుత్ కు గ్రీన్ సిగ్నల్

మన సాక్షి గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేనేతలకు శుభవార్త అందించింది. ఈరోజు నుండి ఉచిత విద్యుత్ అమలుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.నిర్ణయంతో మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లభించనుంది. నేతన్నల ఉచిత విద్యుత్ పథకం కోసం ఏపీ ప్రభుత్వం రూ.125 కోట్ల వ్యయాన్ని భరించనుంది. ఈ చర్య చేనేత రంగానికి గణనీయమైన ఊరటనిస్తుందని, వారి ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని భావిస్తున్నారు.




# పెళ్లి చేసుకోవాలని యువతీకి బెదిరింపులు....

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 1 హైదరాబాద్ ఫతేనగర్ కు చెందిన ఓ యువతిని పెళ్లి చేసుకోవాలని ఫోన్ చేసి చంపేస్తానంటూ మాజీ ప్రియుడు బెదిరింపులకు దిగాడు. ఫతేనగర్ కు చెందిన యువతీ రవికుమార్ గత కొంతకాలం ప్రేమించుకున్నారు. ప్రియుడు రవికుమార్ వేధిస్తుండటంతో పెద్దల సమక్షంలో పంచాయతీ కూడా నిర్వహించారు. అయినా కూడా అతనిలో మార్పు రాలేదు. కాగా ఇటీవల యువతకి పెద్దలు పెళ్లి కుదిరించారు. కాబోయే వరుడుకి రవికుమార్ ఫోన్ చేసి ఆమె గురించి చెడుగా చెప్పాడు. యువతికి ఫోన్ చేసి ఎవరినైనా పెళ్లి చేసుకుంటే అతన్ని చంపేస్తానంటూ బెదిరింపులకు దిగడంతో సదర్ యువతి సనత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## పర్యావరణ రక్షణ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత- రామగుండం ఎక్సైజ్ శాఖ

మన/ సాక్షి// గొంతుక //గోదావరిఖని//పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా రామగుండం ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఖర్జూర మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను కాపాడే హక్కు ప్రతి పౌరుపై ఉందని పచ్చదనం పెంచేందుకు కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రాణవాయువు పెంచే విధంగా వర్షాలు పడేందుకు చెట్లు ఉపయోగపడతాయని మనం వాతావరణంలోని విషవాయువులను ఎదుర్కోవాలంటే ఇంటింటికో మొక్క తప్పకుండా మొక్కలు నాటాలని ఈ మొక్కలు నాటడం ద్వారా అవి పెరిగి వర్షాలు పడే విధంగా ఉపయోగపడతాయని వర్షాలు పడడం ద్వారా రైతులు ఎంతో వ్యవసాయాన్నిఉపయోగకరంగా తీర్చిదిద్దుకునే విధంగా ఈ చెట్లు ఉపయోగపడతాయని పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే విధంగా ప్రతి కుటుంబ సభ్యులు ఇంటింటికో మొక్క నాటాలని ఇలాంటి విధానాన్ని పాటించినప్పుడే వృక్షో రక్షిత రక్షిత అనే విధంగా ప్రజలు ముందుకు వెళ్తారని రామగుండం ఎక్సైజ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దంపేట గౌడ సంఘం ప్రెసిడెంట్ మెరుగు కుమార్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ బైరి సురేష్ గౌడ్ ,గ్రామ ప్రతినిధులు పల్లెర్ల శ్రీనివాస్ గౌడ్, బండి విజయ్ గౌడ్,కానంపల్లి మల్లేష్, మెరుగు చంద్రయ్య గౌడ్ ,ఫీల్డ్ అసిస్టెంట్ రాజయ్య ,ఎక్సైజ్ కానిస్టేబుల్స్ రఘు,గీత పాల్గొన్నారు.

## రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం విస్తృతస్థాయి సమావేశం..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 1 హైదరాబాద్ హిమాయత్ నగర్,డాక్టర్ రాజాబాహదూర్ గౌర్ విజ్ఞాన కేంద్రం లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం మృతి దారుల సంఘం రాష్ట్ర సమితి విస్తృత స్థాయి సమావేశం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథులుగా వృత్తి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి తాటిపాముల వెంకట్రాములు హాజరయి ప్రసంగిస్తూ ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు జరపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణం అన్నారు నూతన జిల్లాలు ఏర్పడిన తర్వాత సహకార సంఘాలను విభజన చేయకుండా సహకార సంఘాలకు ఎన్నికలు జరపకుండా సహకార వ్యవస్థను నిర్వీర్యం చేయడం తో సహకార వ్యవస్థ చిన్నాభిన్నమై వృత్తిదారులకు తీరని శాపంగా మారిందన్నారు వెంటనే విభజించి ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు పాడి పశువులు గొర్రెలు మేకలను అడవిలో మేపుకొనుటకు హక్కుని కల్పించాలని ప్రమాదవశాత్తు మరణించిన జీవాలకు గొర్రెలకు మేకలకు నష్టపరిహారం ఇవ్వాలని చదువుకున్న యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పాల ఉత్పత్తి అభివృద్ధి చెందడానికి మినీ పాల డైరీలకు 80% సబ్సిడీ ఇవ్వాలని 50 ఏళ్ళు దాటిన వృద్ధులకి రూ.5000 ల పింఛన్ ఇవ్వాలని ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరులకు 20 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలకు స్థానిక సంస్థల్లో విద్యా ఉద్యోగాల్లో 42 % శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్రప్రభుత్వం అసెంబ్లీలో పాస్ చేసి కేంద్రానికి పంపించి నెలలు గడిచిన ఆమోదించకుండా బీసీలకు తీరని అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బీసీలందరూ ఐక్యంగా పోరాడాలి అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ...సహకార సంఘాల ఎన్నికల సాధనకై ఆగస్టు 11న జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో మరియు పశుసంవర్ధక శాఖ అధికారులకు వినతి పత్రాలు ఇవ్వాలని మండలానికి ఒక వారసంత నియోజకవర్గానికి ఒక్క కమ్యూనిటీ హాల్ జిల్లాకు ఒక మానస విక్రియ కేంద్రం కేటాయించాలని అన్నారు జిల్లా అధ్యక్షులకు నియోజకవర్గ అధ్యక్షులకు మండలాధ్యక్షుడు పిలుపునిచ్చారు సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లడంగి శ్రావణ్ కుమార్ యాదవ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కటికి రెడ్డి బుచ్చన్న యాదవ్ రాష్ట్ర సలహాదారు గుడిగె శ్రీనివాస్ యాదవ్ మత్స్య కార్మిక సంఘం సంఘం రాష్ట్ర అధ్యక్షులు దిటి నరసయ్య రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ, సంఘ నాయకులు పి బాలయ్య యాదవ్, చేగొండ రాజన్న యాదవ్, చిగుర్ల శ్రీనివాస్, చౌడేపల్లి పర్వతాలు యాదవ్, కంప సాల వెంకన్న, ఈరి భూమయ్య,నంగి కనుకయ్య అన్న మలేష్ యాదవ్, ఐలయ్య,రాజేష్ యాదవ్, తదితర నాయకులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన. జెడ్పి మాజీ చైర్ పర్సన్,

మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 1 విజయ భాస్కర్జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ.గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని ఎల్కూర్ గ్రామానికి చెందిన బోయ చిన్న ఆశన్న %యా/శీ% పెద్ద మునిస్వామి అనారోగ్యం తో మృతి చెందిన విషయం తెలుసుకొని మృతదేహానికి పూలమల వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ వీరి వెంట పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి,ఎల్కూర్ తిమ్మప్ప, నర్సింహులు, పాల్వాయి అయ్యప్ప, పెద్దపల్లి అశోక్, తదితరులు ఉన్నారు.

## కార్మికులకుటుంబానికిభరోసానిచ్చిన కార్మికనేత కౌశికహరి



మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//శుక్రవారం రామగుండం.ఎన్టిపిసి ప్లాంట్ లో విధులు నిర్వహిస్తుండగా గుండెపోటుతో మరణించిన కాంటాక్ట్ కార్మికుడు నరిశెట్టి శ్రీకాంత్ మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శించి వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కార్మిక సంఘాల నేత కౌశిక హరి యాజమాన్యం తో చర్చలు జరిపి ఎక్స్గ్రేషియా ఇప్పించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు



## స్పెషల్ ఆఫీసర్ అరుణశ్రీ వినతి

మన// సాక్షి //గొంతుక //గోదావరిఖని// రామగుండం పారిశ్రామిక కార్పొరేషన్. ప్రాంతంలో స్థానిక విటల్ నగర్ 13, 44 డివిజన్లో దోమల బెడద చాలా ఉంది. ఈ దోమకాటు ద్వారా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రాణాంతక విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలకి ఈ దోమ కాటు వలన అనారోగ్య పాలవుతున్నారు అని, డివిజన్లో ఫాగింగ్ స్ప్రే చేపిస్తే బాగుంటుందని అలాగే డివిజన్లో పారిశుద్ధ పనులు చేపించి శుభ్రంగా ఉంచాలని రామగుండం ప్రజల ఆరోగ్యాలని దృష్టిలో ఉంచుకొని తగు చర్యలు తీసుకోవాలని రామగుండం మున్సిపల్ కమిషనర్ కి కటకు ప్రవీణ్,ఇరుగురాల కళ్యాణ్ వినతిపత్రం అందించడం జరిగింది.

## ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న

### ప్రభుత్వ విప్- ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆగస్టు1 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపూర్ గ్రామంలో వేముల అరుణ ఉపేందర్ యొక్క ఇందిరమ్మ ఇల్లును గృహ ప్రవేశం చేసి వారికి పట్టు బట్టలు పెట్టి ఇచ్చిన మాట ప్రకారం యాట పోతును అందజేశారు, గృహప్రవేశం చేసి ప్రత్యేక పూజా నిర్వహించారు, ఆ తర్వాత ఇల్లును సందర్శించి వంటగదిలో పాలు



పొంగించారు, ఇందిరమ్మ ఇల్లు వచ్చినందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు, గత కొన్నిఏళ్లుగా ఇల్లు కట్టుకోలేని స్థితిలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు రావడంతో చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీర్ల ఐలయ్య కు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి నరేందర్ గుప్తా, తాజా మాజీ ఎంపీపీ తండా మంగమ్మ, ఎంపీడీవో రాములు, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, బత్తిని ఉప్పలయ్య, జిల్లాల శేఖర్ రెడ్డి,ఉపసర్పంచ్ నవ్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు,



## నూతన బాధ్యతలు స్వీకరించిన సిఐ ని కలిసిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు

ఆగస్టు 1 మనసాక్షి గొంతుకఆత్మకూర్(ఎం) మండల కేంద్రానికి ఇటీవల బదిలీపై వచ్చి,నూతనంగా బాధ్యతలు స్వీకరించిన, సిఐ ఎస్ లింగయ్య ని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మర్యాదపూర్వంగా కలిసి శాలువ తో సన్మానించారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొండపల్లి అబ్బసాయిలు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి అజీముద్దీన్ ,బిసి నాయకులు కొమ్మరాజుల శీను, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు,



## ఆగస్టు ఒకటిన ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా

మన //సాక్షి// గొంతుక//గోదావరిఖని//రామగుండం కార్పొరేషన్ ఏరియా శుక్రవారం ఉదయం 10 గంటలకు డ్రైవర్లు మరియు ఓనర్లు రాజేష్ టాకీస్ ఆటో యూనియన్ దగ్గర పెద్దపెల్లి జిల్లా జేఏసీ అధ్యక్షుడు రేణి కుంట్ల సురేష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయబడింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి . బి ఆర్ టి యు. రాష్ట్ర కార్యదర్శి నీలారాపు రవి గారు కేక్ కటింగ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జేఏసీ పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి అయిందాల సదానందం గారు మరియు రాజేష్ టాకీస్ ఆటో యూనియన్ సభ్యులు నరేష్ సతీష్ ఉదయ్ వెంకటేష్ కుమార్ శంకర్ రాజ్ కుమార్ రాజేందర్ వెంకటేష్ అజేందర్ రవి ప్రశాంత్ మోని సతీష్ రషీద్ ఆటో డ్రైవర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## చలో హైదరాబాద్ విజయవంతం చేయండి..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 1 హైదరాబాద్ వికలాంగుల పెన్షన్ రూ 6 వేల కు పెంచాలని వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత, గీత,బీడీ కార్మికుల పెన్షన్ రూ 4 వేల కు పెంచాలని, అలాగే పూర్తి స్థాయి కండరాల క్షణిత కలిగిన వారికి రూ 15 వేల కు పెన్షన్



ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13 న హైదరాబాదు ఎల్బీ స్టేడియంలో నిర్వహించబోయే వికలాంగుల చేత పెన్షన్ దారుల మహా గర్జన చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని ఈనెల 7 తారీఖున హనుమకొండ జిల్లా కేంద్రం ఎం టి ఆర్ గార్డెన్ లో జరుగు సన్నాక సభకు విచ్చేస్తున్న మహా జననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయడం కోసం శుక్రవారం 10 గంటలకు వికలాంగుల చేయూత పెన్షన్ దారులతో సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ అధ్యక్షతన జరిగింది. అనంతరం పెంచికలపేట గ్రామ వికలాంగుల చేయూత పెన్షన్ దారుల కమిటీలు నియమించడం జరిగినది వికలాంగుల కమిటీ అధ్యక్షులు జిల్లపెల్లి శేఖరయ్య ప్రధాన కార్యదర్శి మందపల్లి సుధాకర్ ఉపాధ్యక్షులు మంగ మ్మల్లయ్య కార్యదర్శి ముదిగిరి రూప కోశాధికారి పూలం రాజగోపాల్ రెడ్డి, చేయూత పెన్షన్ దారుల కమిటీ కోలగాని మల్లయ్య ప్రధాన కార్యదర్శి కుండే లక్ష్మి ఉపాధ్యక్షులు కందగట్ల సుదర్శన్ కార్యదర్శి ముదిగిరి ఐలు మల్లు సహాయ కార్యదర్శి మంగ రజిత కోశాధికారి మందపల్లి ప్రమీల వితంతుల కమిటీ అధ్యక్షులు బిట్ల విజయ ప్రధాన కార్యదర్శి మండల లక్ష్మి ఉపాధ్యక్షులు మండల కోమల ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ సీనియర్ నాయకులు సిలువేరు ప్రవీణ్ మాదిగ మండల నాయకులు వర్షం సుధాకర్ మాదిగ మందపల్లి భాస్కర్ మాదిగ మందపల్లి మధుకర్ మాదిగ మందపల్లి ప్రభాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు దామెర రాజేందర్ పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలి..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 1 హైదరాబాద్ ఇటీవల సీనియర్ జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు పెట్టిన తప్పుడు కేసును వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్,బండి విజయ్ కుమార్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుడుతాడి బాపురావు,హన్మకొండ జిల్లా అధ్యక్షుడు టీవీ రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ తదితరులు శుక్రవారం హన్మకొండ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు.జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు బనాయించిన తప్పుడు కేసు వివరాలను వారు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ,రాజేందర్ గతంలో దాదాపు పదేండ్లు వివిధ పత్రికల్లో రిపోర్టర్ గా పనిచేశారని, ప్రస్తుతం సొంత పత్రికనునడుపుతున్నారని,ఐనవోలు తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై రాజేందర్ పత్రికలో వరుస కథనాలు ప్రచురించారని తెలిపారు. దీనిని మనసులో పెట్టుకున్న ఐనవోలు తహశీల్దార్ రాజేందర్ పై కుట్రపన్ని పథకం ప్రకారం ఓ యూట్యూబర్ సహాయంతో పోలీసులతో కుమ్మక్కై కావాలని తప్పుడు కేసు నమోదు చేయించి జైలుకు పంపించారని ఆరోపించారు. నీతి, నిజాయితీతో వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడం సరైంది కాదని అన్నారు. కావాలని ఒకరిద్దరు రాజేందర్ పై సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలు చేస్తున్న యూట్యూబర్ ను వదిలేసి ఏ తప్పు చేయని జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు అక్రమంగా కేసు బనాయించి వేధిస్తున్నారని అన్నారు.ఈ కుట్రపూరిత అక్రమ కేసు వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు పెట్టిన కేసును ఉపసంహరింపజేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఐనవోలు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన భూములు, ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్ లపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. జర్నలిస్టులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులకు బాధ్యులైన ఐనవోలు తహశీల్దార్,ఎస్ఐలను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి జర్నలిస్టు దామెర రాజేందర్ పై అక్రమ కేసు తొలగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొలమాని గోపాల్,పాలడుగుల సురేందర్, సభ్యులు శంకర్ సురేష్,తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు.

## ఉత్తర్వులు జారీ చేసిన జగిత్యాల జిల్లా కలెక్టర్

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 01 మన సాక్షి గొంతుక(గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా బుగ్గరం మండలం చందయ్యాపల్లె లోపంచాయతీ కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు ఉత్తర్వులు జారీ చేసిన జగిత్యాల జిల్లా కలెక్టర్ పంచాయతీ కార్యదర్శులు విధులకు హాజరుకాకుండా తమ అసిస్టెంట్లకు తమ పాస్పోర్టు ఫొటోలతో పాటు మొబైల్ ఫోన్లను ఇచ్చి కార్యాలయాలకు హాజరైనట్లుగా ఫోటోలను అప్లోడ్ చేస్తున్నారు. తాజాగా,పంచాయతీకార్యదర్శి ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి ఫొటోనే అప్లోడ్చేసినట్లు గుర్తించడంతో చందయ్యాపల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజన్నను విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లుగా కలెక్టర్ సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.



## శంకర్‌పల్లిలో మహాలక్ష్మి అమ్మవారికి

# మహిళల మంగళ హారతులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపాన గల విఠలేశ్వర ఆలయంలో గల మహాలక్ష్మి అమ్మవారికి శ్రావణ మాస శుక్రవారం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, మంగళ హారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. లక్ష్మీదేవికి కుంకుమార్చన, ఒడిబియ్యం, ప్రత్యేక పూజలు చేసి, అమ్మ వారిని దర్శించుకున్నారు. మహిళలు సాంప్రదాయ చీరలు ధరించి ఒకరికొకరు పసుపు, కుంకుమ, పండ్లు అందించుకున్నారు. మహాలక్ష్మి మంత్రాలతో ఆలయం మారుమ్రోగింది.



## రెండవ రోజు జనహిత పాదయాత్రలో

# పాల్గొన్న కేఎల్ఆర్ , డిబిఆర్బి

మహేశ్వరం నియోజకవర్గం:-మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) తెలంగాణ రాష్ట్రంలో పరిగి నియోజకవర్గంలో జనహిత.పాదయాత్ర..శ్రమదానం...!! కార్యక్రమాన్ని ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌బి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌బి నేతృత్వంలో రెండవ రోజు జరుగుతున్న కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుసారథ్యంలో మహేశ్వరం నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలతో భారీ ఎత్తున బయలుదేరిన మాజీ శాసన సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యులు కిచెన్నగారి లక్ష్మారెడ్డి , టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి , శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని, మార్కెట్ కమిటీ, దేవాలయాల ఛైర్మన్స్, డైరెక్టర్లు మండల, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, విద్యార్థి సంఘ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు...



# ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షునిగా లక్ష్మణ్ నాయక్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్ట్ 1 హైదరాబాద్ ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మణ్ నాయక్ నూతనంగా ఎన్నికైన సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే లోకల్ బాడీకి ఎన్నికల్లో ఐఎన్టీయూసీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపే లక్ష్యంగా ఐఎన్టీయూసీ పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ ఐ ఎన్ టి యు సి గత ఎన్నిక ల్లో ఐఎన్టీయూసీ ఎంతో కష్టపడ్డారు లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా అదేవిధంగా కష్టపడాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సూచించడం జరిగింది. ఐ ఎన్ టి యుసి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి ఐ ఎన్ టి యు సి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులుగా లక్ష్మణ్ నాయక్ కి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అచ్చంపేట ఐఎన్టీయూసీ తాలూకా కమిటీ అర్షం వ్యక్తం చేశారు .తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ టౌన్ అధ్యక్షులు గౌస్ బాషా బాల్మూరు మండల అధ్యక్షులు ఐ ఎన్ టి సి చందు నాయక్ మౌలానా రాజు రాములు శ్రీరాం నాయక్ రఘు వెంకటేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన.

# మాజీ చైర్ పర్సన్ సరితమ్మ

మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 1 విజయ భాస్కర్జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ.గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని ఎల్కూర్ గ్రామానికి చెందిన బోయ చిన్న ఆశన్న %ా/శీ% పెద్ద మునిస్వామి అనారోగ్యం తో మృతి చెందిన విషయం తెలుసుకొని మృతదేహానికి పూలమల వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ వీరి వెంట పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి,ఎల్కూర్ తిమ్మప్ప, నర్సింహులు, పాల్వాయి అయ్యప్ప, పెద్దపల్లి అశోక్, తదితరులు ఉన్నారు.



## కిడ్నీ సమస్యతో హాస్పిటల్లో చేరిన వంగూరి రాజయ్యను పరామర్శించిన మనోహర్

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు కడ్నీ సమస్యతో కరీంనగర్ చల్మెడ ఆనందరావు ఆసుపత్రిలో డయాలసిస్ జరుగుతున్న గూడూరు గ్రామానికి చెందిన కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు వంగూరి దిలీప్ తండ్రి వంగూరి రాజయ్య ని పరామర్శించిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, మైనార్టీ నాయకులు ఎండి.జహంగీర్, గూడూరు గ్రామశాఖ అధ్యక్షులు ప్రభాకర్, శేఖర్ చారి, నరేంద్ర చారి తదితరులు.

# అక్రమంగా మానేరు వాగు నుండి ఇసుక రవాణా




ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు 31.07.2025 రోజున సాయంత్రం 6గంటలకు అవునూర్ గ్రామ శివారులో అక్రమంగా మానేరు వాగులో నుండి ఇసుకను లోడ్ చేసుకొని తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని ట్రాక్టర్ డ్రైవర్ మామిండ్ల పర్శురాములు %ం%/నారాయణ 38సం “లు . వెంకటాపూర్ మరియు ఓనర్ పాక రామస్వామిపర్శురాములు.40 రామలక్ష్మణ పల్లి అనువారని పట్టుకొని ఈరోజు రిమాండ్ కి పంపనైనది అని ముస్తాబాద్ గణేష్ తెలిపినారు.

# నేడు చేవెళ్లకు మంద కృష్ణ మాదిగ రాక



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి వృద్ధులు, వితంతువుల చేయూత పెన్షన్ రూ. 4 వేలకు, వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచాలని, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్ హామీని నెరవేర్చాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి అంటే కొత్త వారికి కూడా పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సభ జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ హాజరవుతున్నారని కాడిగల్ల ప్రవీణ్ అన్నారు. చేవెళ్లలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం సభ జరుగుతుందని, ప్రతి ఒక్కరికి భోజన సౌకర్యాలు ఉన్నాయి. అన్ని గ్రామాల్లో ఉన్న పెన్షన్ దారులు, పెన్షన్ రాని వాళ్లు, వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, బీడీ కార్మికులు, బోదకాలు బాధితులు, హెచ్ఐవి, డయాలసిస్ బాధితులను, చేయూత పరిధిలోకి వచ్చే పెన్షన్ దారులందరూ గ్రామాల్లో ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసుకొని అధిక సంఖ్యలో సభకు తరలి రావాలని కోరారు.

# సొంత ఖర్చులతో శివాలయాన్ని పునర్నిర్మించిన ఆదర్శ దంపతులు...

## పత్తి సమ్మయ్య చిలకమ్మ దంపతులను ఘనంగా సన్మానించిన స్థానికులు...



మన సాక్షి గొంతుక /తొర్రూరు ఆగస్టు 01. మహబూబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల మారుమూల గ్రామ పత్తి పుల్లయ్య – ఎంకమ్మ ప్రథమ పుత్రుడిగా జన్మించి అంచలంచెలుగా ఎదుగుతూ.. దైవ, సమాజ సేవకై కంకణం కట్టుకొని ఎన్నో సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటూ, ఆ సేవ దృక్పథంతో తొర్రూరు పట్టణంలోని పాటిమీద శివాలయం గుడి ని తన సొంత ఖర్చులతో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వామి శివాలయాన్ని పున:నిర్మాణం చేసి, తానే వేధ పండితులతో హెూమ , యాగాలతో అతిరథ మహాను బావులను, శివభక్తుల, పెద్దల సమక్షంలో ఆలయాన్ని ప్రారంభించడం జరిగింది.కావున తన సేవను గుర్తించి శ్రీ జంగమేశ్వర శివస్వామి కమిటీ వారు ముందుకువచ్చి పత్తి సమ్మయ్య – చిలకమ్మ ఆదర్శ దంపతులను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు – టేకు సమ్మయ్య ఉపాధ్యక్షులు. అల్లం వెంకన్న,ప్రధానకార్యదర్శి పస్తం సాంబ, ప్రధాన కార్యాదర్శి నర్కుటి జంపా, కోశాధికారి నర్కుటి అనిల్, కమిటీ సభ్యులు భూతం మద్దయ్య , నర్కుటి బద్రి, అల్లం దుర్గా, భూతం భరత్, భూతం లింగయ్య పస్తం ఉప్పలయ్య, టేకు రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ

## చేసిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




మన సాక్షి గొంతుక ప్రతినిధి: మంచిర్యాల, ఆగస్టు 01. మంచిర్యాల జిల్లా రాజీవ్ నగర్ లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. తరగతి గదులు, భోజన గదులను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుంటూ చదువులో రాణించాలని విద్యార్థులను కోరారు.




# మండల ట్రాక్టర్ ఓనర్లతో సమావేశం

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు ముస్తాబాద్ %వా× జు౧%. గణేష్ ముస్తాబాద్ మండల ట్రాక్టర్ డ్రైవర్లు, ఓనర్లతో సమావేశం ఏర్పాటు చేసినారు.ఇట్టి సమావేశంలో %వా×% ట్రాక్టర్ డ్రైవర్ లు, ఓనర్లతో పాటించవలసిన నియమ నిబంధనలు అనగా ప్రతి ట్రాక్టర్ కి నెంబర్ ప్లేట్ ఇన్సూరెన్స్ ఆర్ సి తప్పకుండ ఉండాలని మైనర్లను డ్రైవర్ లుగా పెట్టకూడదని ప్రతి డ్రైవర్ తప్పకుండ లైసెన్స్ కలిగి ఉండాలని అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక, మట్టిని తరలిస్తే చట్ట ప్రకారం కేసులు చేస్తామని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని తెలియజేసినారు. ఇట్టి సమావేశంలో ముస్తాబాద్ మండల ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులు పాల్గొన్నారు.




# బీజేపీ లో పలువురి చేరిక

మన సాక్షి గొంతుక ప్రతినిధి : వేమనపల్లి, ఆగస్టు 01. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం వేమనపల్లి మండలం,ముల్కలపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ వేమనపల్లి మండల అధ్యక్షులు ఏట మధుకర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాపర్తి వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కోడి రమేష్ సమక్షంలో ముల్కలపేట గ్రామానికి చెందిన రంగు శంకర్ గౌడ్, రంగు బాపు గౌడ్,ఎల్కరి రవి బీజేపీ పార్టీలో చేరారు. వీరికి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాపర్తి వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కోడి రమేష్ పార్టీ కండువా కప్పి పార్టీ లోనికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలోమండల ప్రధాన కార్యదర్శులు ఎనుముల వెంకటేష్, కొప్పుల చరణ్ రాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మడే శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షులు ముల్కల సత్యనారాయణ, నౌనూరి రమేష్ గౌడ్, నగోష పోచన్న, బిజేవైఎం అధ్యక్షులు కంపెల అజయ్ కుమార్, జుమ్మిడే వెంకటేష్, బీజేపీ నాయకులు కొప్పుల మధునయ్య, సీపెల్లి కిషోర్, కోయిల స్వామి, కుబిడే అంజన్న, గొండే రాజన్న, కొత్తూరి పోచయ్య, మడే సమ్మయ్య, ఎల్కరి శేఖర్, ఎల్కరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ క్లీన్ అండ్ గ్రీన్ సీజనల్ వ్యాధులపై అవగాహన...

## సి డి ఎం ఏ జాయింట్ డైరెక్టర్ నారాయణరావు, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ ...




మన సాక్షి గొంతుక / తొర్రూర్ ఆగస్టు 1. తొర్రూర్ మున్సిపాలిటీ పలు వార్డులలో ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా శు క్రవారం సిడి ఎంఏ జాయింట్ డైరెక్టర్ నారాయణ రావు శుక్రవారం తొర్రూర్ మున్సిపాలిటీ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ తో కలిసి సందర్శించారు,ఈ సందర్భంగా సి డి ఎం ఏ జాయింట్ డైరెక్టర్ నారాయణ రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హండ్రెడ్ డేస్ యాక్షన్ ప్లాన్ అన్ని మున్సిపాలిటీలో విజయవంతంగా సాగుతుందని అన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ పై పబ్లిసిటీ పార్కుల డెవలప్మెంట్ సీజనల్ వ్యాధుల నివారణ ఇలా రోజుకో ప్రోగ్రాం ను అమలు చేస్తున్నారని దీనికి ప్రజల నుంచి మంచి మద్దతు లభిస్తుందని అన్నారు. సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మున్సిపాలిటీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారి భాగస్వామ్యంతోనే పరిష్కరించడం ఈ ప్రోగ్రాం యొక్క ఉద్దేశమని వారు తెలిపారు, అదేవిధంగా మున్సిపాలిటీల ఆదాయం పెంచడం క్లీన్ అండ్ గ్రీన్ పర్యావరణ పరిరక్షణ ప్రధానమైన అంశాలుగా మున్సిపల్ డిపార్ట్మెంట్ ఈ 100 డేస్ యాక్షన్ ప్లాన్ ను అమలు చేసిందని వివిధ అంశాల్లో ప్రజల్లో అవగాహన చైతన్యం పెంపొందించడం కోసం ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. అంతకుముందు వార్డ్ ఆఫీసర్లతో రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి ఇంటి పన్నుల పెంపు వసూలు మిక్స్ ప్రాపర్టీ ట్రేడ్ లైసెన్సులపై అవగాహన కల్పించారు,మునిసిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధికి ప్రజల సహకరించాలని మీ అందరి సహాయ సహకారాలతో తొర్రూరు మున్సిపాలిటీ నీ రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానాన్ని తెలిపారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ ఏఈ రంజిత్. మేనేజర్ కట్టస్వామి. వార్డ్ ఆఫీసర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్న ను కలిసిన గుడిసె వాసులు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్ట్ 1 హైదరాబాద్ మండలంలోని పోగుల ఆగయ్య నగర్ కు చెందిన గుడిసె వాసులు తమ ఇండ్లను భూ కబ్జాదారుడైన భూక్య మోతీలాల్ కోసం అధికారులు కూల్చివేశారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాదులోని క్యూ న్యూస్ ఆఫీసులో ప్రజాసంఘాల నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, పోత సునీత ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు వినతిపత్రం సమర్పించారు. పదహారేండ్లుగా పోగుల ఆగయ్య నగర్ లో తాము గుడిసెలు వేసుకొని జీవిస్తూ రేకుల షెడ్డులతో సిమెంట్ ఇటుకలతో ఇల్లు నిర్మించుకున్నామని వీటికి ఇంటి నెంబర్లు ఉన్నాయని, కరెంటు బిల్లులు కూడా చెల్లిస్తున్నామని ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా అధికారులు ఇండ్లు కూల్చివేయడం మూలంగా నిత్యవసర వస్తువులు సామాగ్రి వస్త్రాలు ధ్వంసమై లక్షలాది రూపాయల నష్టం జరగడంతో పాటు సర్వం కోల్పోయామని ఆవేదన చెందారు. బాధ్యులైన అధికారులు కబ్జాదారులపై చర్య తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు ఎమ్మెల్సీకి విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మున్సిపల్ పోలీస్ అధికారులకు ఫోన్ చేసి బాధితులకు అండగా నిలవాలని వారికి న్యాయం చేయాలని సూచించారు.త్వరలో సంఘటన స్థలాన్ని పరిశీలించి తగు విచారణ జరిగి న్యాయం జరిగేలా అధికారులకు ఆదేశిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు చాపతి కుమార్ గాడికి పోత సునీత మాదాసి సురేష్ ల తో పాటు భూపాధితులు ఇండ్లు కోల్పోయిన గుడిసవాసులు పాల్గొన్నారు.

# బీసీ కమ్యూనిటీ కాంప్లెక్స్ ని నిర్మించండి.. ఆకుల శ్రీ వాణి



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ మాజీ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి మాట్లాడుతూ బీసీ సామాజిక ఆర్థిక అభివృద్ధికి సరూర్నగర్లో కొత్తపేట ఓల్డ్ కోర్టు స్థలం వద్ద బీసీ కమ్యూనిటీ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించాలని.. హెచ్ఎండిఏ కమిషనర్ స్వరూప్ రాజ్ కి వినతి పత్రం అందించి బీసీ సోదరులకు స్వయం ఉపాధికి మార్గం చూపాలని ఆకుల శ్రీవాణి కోరడం జరిగింది

# ఆటో కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తాం

## రాష్ట్ర ఆటో జేఏసీ ప్రణాళిక చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి: మంచిర్యాల, ఆగస్టు 01. మంచిర్యాల జిల్లా కేంద్రం లో ఆటో ఓనర్స్,డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవం సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జెండా ఎగురవేసి కేక్ కట్



చేసి మిఠాయిలు పంచుకొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆటో జేఏసీ ప్రణాళిక చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ శుక్రవారం ఆటో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ.... దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ఉన్నత చదువులు చదివిన యువత ఉద్యోగ అవకాశాలు రాక ఉపాధి కోసం ఆటో లు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటోడ్రైవర్లు గిరాకులు లేక కుటుంబాలు గడవక రోడ్డున పడ్డాయన్నారు. కొందరు ఆటో డ్రైవర్లు అప్పుల బాధలు భరించలేక రాష్ట్రవ్యాప్తంగా 80 మంది ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం కానీ మంత్రులు కానీ స్పందించకపోవడం చాలా బాధాకరం కడుగు శోచనీయం అన్నారు. ఇప్పటికైనా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి 1000 కోట్లతో ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డీ లేని రుణాలు అందించి ప్రతి ఆటో కార్మికులకు ప్రతినెల 12 వేల రూపాయలు జీవన భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో 50% ఆటో కార్మికులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిచో భవిష్యత్ కార్యాచరణలో భాగంగా త్వరలోనే అసెంబ్లీ ముట్టడి చేపడతామని తెలిపారు. ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల పట్టణాల నుండి హాజరైన సీనియర్ ఆటో డ్రైవర్లని గుర్తించి 120 మందికి శాలువా లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ మురళీధర్, పొట్ట మధుకర్, చల్లవిక్రమ్, కట్ట రాంకుమార్, కలవల అంజయ్య, మొయ్య రాంబాబు, సంపత్ కుమార్, శేఖర్, ఎండి షఫీ, శ్రీనివాస్, ప్రభాకర్, హైమద్, వెంకటేష్, ఆవుల సుధాకర్, ఎండి. హబీబ్, పులి రాజేందర్, ఎండి. అషు, గట్టయ్య, శేఖర్ మహేష్,శ్రీనివాస్,బాబా, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# పది సంవత్సరాల తర్వాత రేషన్ కార్డులు లబ్ధిదారుల్లో ఆనందం...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 1 హైదరాబాద్ గత పది సంవత్సరాల నుండి రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు రేషన్ కార్డులు రావడం సంతోషంగా ఉందని లబ్ధిదారులు తెలిపారు. కంటోన్మెంట్ లో శుక్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్ కలెక్టర్ హరి చందన ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆధ్వర్యంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. గతంలో ఏ పథకానికి అప్లై చేయాలన్న తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి అడిగే వారిని ఇప్పుడు మా బాధలు తీరిపోయాయని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రేషన్ కార్డు ప్రతి లబ్ధిదారుడికి అందజేస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని ఆయన వెల్లడించారు. హైదరాబాదులో 55,378 ఖైరతాబాద్ లో 1953 కొత్త కార్డులు పంపిణీ చేస్తామని ఆయన అన్నారు. ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత ప్రయాణం ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా వంటి పథకాలను విజయవంతంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కాగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతుండగా బంజారాహిల్స్ లో బి ఆర్ ఎస్ కార్పోరేటర్ వెంకటేష్ దానం నాగేందర్ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పది సంవత్సరాలు రేషన్ కార్డులు ఇవ్వని వాళ్లు నేడు కాంగ్రెస్ ఇస్తుంటే కడుపు మంటగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఇదే సమయంలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ కలుగజేసుకున్నారు ఇరు పార్టీల నాయకులను సముదాయించి పొన్నం ప్రభాకర్ తన ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కలెక్టర్ హరి చందన దానం నాగేందర్ దాసోజు శ్రవణ్ కుమార్ రేషన్ కార్డ్ లబ్ధిదారులు స్థానికులు పాల్గొన్నారు.

# జూలై 30 , 31 మెడికల్ బోర్డ్ అన్యాయం అక్రమం



మన సాక్షి గొంతుక ప్రతినిధి: మందమర్రి, ఆగస్టు 01.మందమర్రి హెచ్ఎంఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హెచ్ ఎం ఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....హైయ్యర్ రిఫరల్స్ పేరుతో 9 నెలలు 52 మంది కార్మికులకు జీతాలు రాకుండా చేసి కోతపెట్టి చివరకు కేవలం ఐదుగురిని మాత్రమే ఇన్వాలిడేషన్ చేయండంలో ఆంతర్యం ఏమిటి ప్రశ్నించారు. 47మంది కార్మికులను అన్యాయంగా ఫిట్ ఫర్ సేం జాబంటే ఇంతకంటే దారుణం ఏముంటుందని కామ్రేడ్ రియాజ్ అహ్మద్ మండిపడ్డారు. ఫిట్టైతే 9నెలల క్రితమే వాల్లపని వాల్లకిస్తే 9నెలల జీతం దగ్గరదగ్గరగా 15 నుండి 20 లక్షల రూపాయలు నష్టపోకుండా ఉండేవారు కదా అని రియాజ్ అహ్మద్ ప్రశ్నించారు. 52 మంది కార్మికులు హయ్యర్ రిఫరల్స్ కు పోయినవారిని 9నెలలు అన్ ఫిట్ల ఉంచి ఇప్పుడు అందరూ ఫిట్టంటే అర్థమేంటి? మీకు బేరం కుదరలేదా? పైసలు ముట్టలేదా? ఎందుకు ఫిట్ చేసిర్రు అన్నారు. ఒకవేళ నిజంగనే వాల్లు ఫిట్టుగుంటే ఈరోజు ఫిట్టన్నావ్ మరి ఆరోజు ఫిట్టెందుకనలేదని హెచ్చరించారు.వెంటనే వీల్లందరికీ మల్లీ మెడికల్ బోర్డ్ నిర్వహించి అందరినీ అన్ ఫిట్ చేయాలని హెచ్ఎంఎస్ డిమాండ్ చేస్తోందన్నారు. హై డిజిగ్నేషన్ కార్మికులను జనరల్ అసిస్టెంట్లుగా మార్చి వారిని మానసిక్షోభకు గురిచేస్తే హార్ట్ ఎటాక్ లు రావచ్చు, సూసైడ్ అటెంప్ట్ కావచ్చని వీటికి బాధ్యత యాజమాన్యానిదేనని రియాజ్ అహ్మద్ హెచ్చరించారు.గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు సిగ్గుపడాలన్నారు.మైనింగ్, టెక్నీషియన్స్ కు డిజిగ్నేషన్ ప్రొటెక్షన్ మాట్లాడామని వారికి వారివారి పనులనే ఇచ్చేవిధంగా ఒప్పందం చేశామని పేపర్లలో మీటింగుల్లో ఊదరగొట్టారని ఇదేనా మీరు చేసుకున్న అగ్రిమెంట్ అని రియాజ్ తీవ్రంగా ఖండించారు. 52మంది కుటుంబాలను సింగరేణి సంస్థ ఆదుకోవాలని, వారందరినీ తిరిగి అన్ ఫిట్ చేయాలని హెచ్ఎంఎస్ డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పారపుసారయ్య, మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ జే.శ్రీనివాస్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పార్వతి రాజిరెడ్డి, కార్యదర్శి ఎర్ర శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్జరీ సంతకం చేశాడంటూ ఫిర్యాదు



తిరుమలాయపాలెం మన సాక్షి గొంతుక న్యూస్ఆర్థిక లావాదేవీల విషయమై, ఫోర్జరీ సంతకం చేశాడంటూ ఓ వ్యక్తి పోలీసులను ఆశ్రయించిన ఘటన తిరుమలాయపాలెం మండలంలో చోటుచేసుకుంది.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం .మండలంలోని బీరోలు శివారు, బంధంపల్లి గ్రామానికి చెందిన, ఓ వ్యక్తి అదే గ్రామానికి చెందిన,ఓ వ్యక్తిఅనే వ్యక్తి వద్ద తీసుకున్న అప్పు నిమిత్తం,తన సంతకం ఫోర్జరీ చేశాడని శుక్రవారం తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.




# నూతన ఏపీఎం గా నర్సింహ్మా

ఆగస్టు 1 మన సాక్షి గొంతుకఆత్మకూర్(యం)మండల సమాఖ్య నూతన ఏపీఎం గా జి నర్సింహ్మా వీధుల్లోకి చేరడం జరిగింది ,ఇంతకు ముందు రాజాపేట లో విధులు నిర్వహించడం జరిగింది,అని సాధారణ బదిలీలో భాగంగా నిర్వహించిన కౌన్సిలింగ్ లో ఆత్మకూర్ మండల సమాఖ్య కు ఏపీఎం గా రావడం జరిగింది అన్నారు, ఇక్కడ ఏపీఎం గా పని చేసిన కే పక్కీరయ్య మోత్కూర్ మండల సమాఖ్య ఏపీఎం గా బదిలీ కావడం జరిగింది,



మన // సాక్షి //గొంతుక// గోదావరిఖని//రామగుండం కార్పొరేషన్ ఏరియా.వందరోజుల ప్రణాళికలో భాగంగా నగరాన్ని పరిశుభ్రత తో పాటుగా ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి పాటుపడుతున్న పారిశుద్ధ్య కార్మికులకు డిప్యూటీ కమిషనర్ ఎన్ వెంకట్ స్వామి సూచనల మేరకు21 డివిజన్. లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రామగుండం నగరపాలక పారిశుద్ధ్య కార్మికుల కోసం ఆరోగ్య శిబిరంలో ఏర్పాటు చేసే పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది మరియు వారికి ఆరోగ్య సంరక్షణ రికార్డులను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏరియా డివిజన్ ఆఫీసర్ సాయి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్స్ మధుకర్ శ్రీకాంత్ తోపాటు శానిటరీ ఇన్స్పెక్టర్ రంగు నాగభూషణం డివిజన్ సహాయ పర్యవేక్షకులు ఆడెపు శ్రీనివాస్ యూసుఫ్ డివిజన్ ఆర్పి లు పాల్గొని పారిశుధ్య కార్మికుల కు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేయడం జరిగింది

# జనహితం పాదయాత్రలో ఉత్సాహం



పరిగి నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనహితం పాదయాత్రలో భాగంగా పరిగి నియోజకవర్గంలో కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి స్థానిక శాసనసభ్యుడు రామ్ మోహన్ అధ్యక్షత వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ఎస్సిడిపార్ట్మెంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ఉద్దేశించి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ తీసుకుంటున్న చర్యలను వివరించారు.ఈ సందర్భంగా టీపీసీసీ సీనియర్ నాయకులు, గౌరవ మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు, రంగా రెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చాలా నరసింహా రెడ్డి, తెలంగాణ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత పాల్గొన్నారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేసారు.

మన సాక్షి
గొంతుక
శనివారం 02
ఆగస్ట్ 2025



# పరామర్శ...

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ పట్టణానికి చెందిన ప్రముఖులు,జీడికల్ రామచంద్రస్వామి దేవాలయం మాజి చైర్మన్ నాగబండి సుదర్శనం గారు శుక్రవారం పరమపదించారు.కాగా ఈ విషయం తెలుసుకొన్న మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య నాగబండి సుదర్శనం గారి స్వగృహంలో భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుమారులు నాగబండి రవీందర్ మరియు ఉపేందర్ లను పరామర్శించారు.మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ ఎండీ మాజీద్ బిజ్జల నవీన్ కుమార్ యాకుబ్ పాషా సౌడా మహేష్ ఆనంతుల ఆంజనేయులు రాజ్ కుమార్ తుంగ సతీష్ ఎండీ ఆజమ్ తదితరులు పాల్గొన్నారు.



## పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:వాసవి క్లబ్ గెలాక్సీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు బిజ్జాల నవీన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.అందులో భాగంగా పేద మహిళకు కుట్టు మిషన్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బచ్చు పవన్ పాల్గొనడం జరిగింది.అలాగే స్థానిక అంబేద్కర్ నగర్ ఇండస్ట్రియల్ ఏరియాలో అంగన్వాడి పిల్లలకు మాదంశెట్టి రమేష్ చంద్ర సహకారంతో పిల్లలకు పలకలు వాటర్ బాటిల్లు కేంద్రానికి ఒక ట్యూబ్ లైట్ అందించి వారి మధ్యలో జన్మదినోత్సవం జరుపుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో వాసవి గెలాక్సీ క్లబ్ అధ్యక్షులు తాడూరి సంతోష్ రాజు,చార్టెడ్ ప్రెసిడెంట్ గందె వేణు,శర్మిరాల ఉపేందర్,గట్టు శ్రీనివాస్,మధు,శివరామకృష్ణ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ ను సన్మానించిన ముస్లిం మైనార్టీ నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ జిల్లా విద్యా రంగంలో గొప్ప పురోగతి సాధించింది.దేశ వ్యాప్తంగా విడుదలైన నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (ఎన్.ఏ.ఎస్) ఫలితాల్లో జనగామ జిల్లా 50వ స్థానాన్ని దక్కించుకుంది.ఈ క్రమంలో జిల్లాలో విద్యా వ్యవస్థను సమర్థంగా పర్యవేక్షించి, పాఠశాలలు,కళాశాలలను సందర్శించి విద్యార్థులకు ప్రోత్సాహం ఇచ్చిన కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా షేక్ సేవలను గుర్తించి ముస్లిం మైనార్టీ నాయకులు శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకుబ్ పాషా,ఆర్టీసీ కాలనీ ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా నిబద్ధత,పర్యవేక్షణ వల్లే జిల్లాకు ఈ గౌరవ ప్రద స్థానం లభించిందని అభిప్రాయపడ్డారు.విద్యా రంగాన్ని అభివృద్ధి చేసే విధంగా తీసుకున్న చర్యలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మజీద్ అధ్యక్షుడు మహమ్మద్ మోహినుద్దీన్,ఇమామ్ ఇమ్రాన్ అహ్మద్,నాయకులు అక్బర్ భాయ్,ఆసిఫ్,జావిద్,నిజాం, సాదిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికురాలిగా మారిన తాజా మాజీ కార్పొరేటర్



మన// సాక్షి//గొంతుక//గోదావరిఖని/రామగుండం కార్పొరేషన్ ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపే చెత్త సమస్యను పరిష్కరించడంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు విఫలం కావడంతో తన డివిజన్ పరిధిలోని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని 25వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు పరిశుద్ధ కార్మికురాలిగా మారి ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించారు. 25వ డివిజన్ లో చెత్త సేకరణకు సంబంధించిన వాహనాలు రాకపోవడంతో ప్రజలు పలుమార్లు నగునూరి సుమలత రాజు దృష్టికి తీసుకు రాగా ఆమె అధికారులకు పలు మార్లు ఫిర్యాదులు చేసినా కనీస స్పందన లేకపోవడంతో ఇక చేసేది ఏమీ లేక ఆమె స్వయంగా తన స్కూటీకి రెండు డబ్బాలను అమర్చుకొని చెత్త సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ గత నెల రోజులుగా మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన పారిశుధ్య కార్మికులు 25వ డివిజన్ లో చెత్త సేకరణకు రాకపోవడంతో తానే పరిశుద్ధ కార్మికురాలిగా మారాల్సిన పరిస్థితి వచ్చిందని వివరించారు.రోడ్లపై చెత్త కుప్పలుగా పేరుకుపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని, ఇప్పటికే జ్వరాలు విజృంభిస్తున్న సమయంలో అధికారులు పూర్తిగా కమిషన్లకు అలవాటు పడి ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం గా వ్యవహరించడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలు ప్రారంభమైనప్పటి నుంచి వీధులన్నీ చిత్తడిగా మారి, పాములు, విషపూరిత పురుగులు సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు. 25వ డివిజన్ లోని పలు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అధోగతికి గురైందని, ఫాగింగ్ చేపట్టకపోవడం వల్ల దోమలు పెరిగి విష జ్వరాలు, వ్యాధుల బారిన ప్రజలు  పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో అధికార పార్టీకి చెందిన నేతల డివిజన్లకు మాత్రమే అధికారులు పనిచేస్తున్నారని ఆరోపించారు. అధికారులు అధికార పార్టీ నాయకుల మెప్పుకోసం పనిచేయడం ఇకనైనా మానాలని హితువు పలికారు. 25వ డివిజన్ అభివృద్ధి, పారిశుధ్యం విషయంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని సుమలత హెచ్చరించారు. తాజా మాజీ కార్పొరేటర్ సుమలత రాజు చేపట్టిన ఈ వినూత్న నిరసన ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. నిన్న మొన్నటి వరకు కార్పొరేటర్ గా బాధ్యతలు చేపట్టిన సుమలత ఇంటింటికి వచ్చి చెత్త సేకరణ చేస్తుండడంతో ప్రజలు ఇదేనా ప్రజాపాలన అంటూ ఆగ్రహం వ్యక్తం చేయడం కల్పించింది.

## పాలకుర్తి మండల బసంత్ నగర్ వర్కర్స్ క్లబ్ లో





మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//పెద్దపెల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం.శ్రావణ శుక్రవారం పాసపు కుంకుమ గాజుల వేయినం కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ ప్రత్యేకమైన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం శాసన సభ్యులు శ్రీ సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ హాజరై, మహిళలకు పసుపు కుంకుమ, గాజులు అందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. వారి హాజరుతో కార్యక్రమం మరింత వైభవంగా మారింది.

శ్రావణ మాసం శుక్రవారాలు హిందూ సంప్రదాయంలో ప్రత్యేక స్థానం కలిగి ఉన్న నేపథ్యంలో, మహిళల సంక్షేమం, ఐక్యత, సాంస్కృతిక విలువల పరిరక్షణ కోసం నిర్వహించిన ఈ వేడుకలో అనేక మంది స్థానిక మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం, మంగళహారతులు, సంగీత విభావరి, సాంప్రదాయ నృత్యాల ప్రదర్శనలు చోటుచేసుకున్నాయి.ఈ సందర్భంలో మాట్లాడుతూ శ్రీమతి మనాలి ఠాకూర్ అన్నారు:మన సంప్రదాయాల సౌందర్యం మన సంస్కృతిని నిలుపుతుంది. శ్రావణ మాస శుక్రవారాలు మహిళల ఆరాధనకు, స్త్రీ శక్తికి ప్రతీక. ఈ సందర్భంగా మీరు అందరూ ఆనందంగా పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది. మహిళల అభివృద్ధికి, సాంఘిక రంగాల్లో వారి భాగస్వామ్యం పెరగాలనిఆశిస్తున్నానుఈ వేడుకను స్థానిక మహిళా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు సమష్టిగా నిర్వహించగా, కార్యక్రమ నిర్వహణలో స్థానిక నాయకులు, వలంటీర్లు, యూత్ సభ్యులు విశేషంగా సహకరించారు. ప్రత్యేకంగా రూపొందించిన హంగులతో వేదిక అలంకరణ, పూజా సమగ్రతమరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకను మరింత విశిష్టతతో నింపాయి.అనంతరం మహిళలకు ప్రీతిభోజనం ఏర్పాటు చేయబడింది. వందలాది మంది మహిళలు ఈ కార్యక్రమానికి హాజరై, సంప్రదాయబద్ధంగా వేడుకను ఆస్వాదించారు.



## మానవత్వం చాటుకున్న. ఆర్.కిషోర్

మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 1 విజయ భాస్కర్గద్వాల్ లోని తన పర్యటన ముగించుకొని అలంపూర్ వస్తుండగా ఎర్రవల్లి కి వెళ్లే మార్గంలో డానియల్ పాస్టర్ నీ బాలస్వామి పాస్టర్ నీ గుర్తుతెలియని వ్యక్తి  బైక్ పై వెళ్ళే క్రమంలో కారు బైక్ ఢీకొన్న విషయాన్ని గమనించిన జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్.కిషోర్ తన వాహనాన్ని దిగి తలకు గాయం కావడంతో రక్తం రాకుండగా బట్ట కట్టి తనతో మాట్లాడి అంబులెన్స్ లో  ఎక్కించి హాస్పిటల్ కు పంపడం  జరిగింది .



## ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల కేంద్రంలో  ఇందిరమ్మ గృహాలకు  శంకుస్థాపనలు చేయించిన తెలంగాణ పిసిసి మెంబర్ పైడిపల్లి  కిషోర్ కుమార్ ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు మధిర నియోజకవర్గం గాంధీ పదం అధ్యక్షులు   పసంగులపాటి కోటేశ్వరరావు  మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుపల్లి ప్రేమ కుమార్ నూతన గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మరీదు శీను మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆంతోటి వెంకటేశ్వర్లు  గ్రామ కాంగ్రెస్ కార్యదర్శి వేణుగోపాల్   కాంగ్రెస్ సీనియర్ నాయకులు యార్లగడ్డ కృష్ణయ్య గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు అరుణ్ కుమార్ మరియు కాంగ్రెస్ నాయకులు పామర్తి గంగాధర్  కాంగ్రెస్ కార్యకర్తలు మరియు ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు మొదలైన వారు పాల్గొన్నారు.

## కాకరవాయి గ్రామ నివాసికి గౌరవ డాక్టరేట్ .



తిరుమలాయపాలెం మన సాక్షి గొంతుక న్యూస్ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామానికి చెందిన ధర్మపురి వెంకటయ్య-బుచ్చమ్మ దంపతుల కుమారుడు ధర్మపురి మధు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఫిజిక్స్ విభాగంలో గౌరవ డాక్టరేట్ పట్టాను పొందారు.మధు 1 నుండి 10 వరకు కాకరవాయి ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్ పాల్వంచ గురుకుల విద్యాలయంలో, డిగ్రీ నిజాం కళాశాలలో,%ూ+% హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చదువుకున్నారు.ప్రస్తుతం హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న ధర్మపురి మధుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. ఉపేందర్ గారి పర్యవేక్షణలో " హెటెరోవాలెంట్ మెటల్ ఆక్సైడ్ ఆధారిత సెమీకండక్టర్ ఫోటోక్యాటాలసిస్ ద్వారా మురుగునీటి నుండి సేంద్రీయ రంగులను తొలగించడం పై పరిశోధనలు " అనే అంశంపై పరిశోధన చేసి పీహెచ్డీ సిద్ధాంత గ్రంధాన్ని హైదరాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ అవార్డుని ప్రకటించింది.మధుకు భార్య లక్ష్మి మరియు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## మంత్రుల పర్యటన విజయవంతం కోసం పార్టీ శ్రేణులను సమీక్షించిన :-మనాలి ఠాకూర్



మన //సాక్షి //గొంతుక//గోదావరిఖని//పెద్దపెల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలం:- మండలం లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను సమీకరించి మురుమూరు ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం ఇతర అభివృద్ధి పనుల సభ రాష్ట్ర మంత్రులు ఆగస్టు 3 ఆదివారం రోజున జరుగుతున్న సభను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులను హితో పలికారు,అంతర్గాం మండల కేంద్రంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో మన ప్రాంత రైతుల కొరకు ఏర్పాటుచేసిన ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తూ అదేవిధంగా మరిన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినటువంటి అభివృద్ధి పనుల ప్రారంభం కొరకై పలువురు మంత్రులను ఆహ్వానించి పెద్ద సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆ సభను విజయవంతం చేయాలని ముఖ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు



### మాల మహానాడు పాల్వాయి గ్రామశాఖ అధ్యక్షుడుగా

## కొల్కులపల్లి కొండలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:మాల మహానాడు జిల్లా మరియు మండల అధ్యక్షులు అదేశాల అనుసరంగా గుర్రంపోడు మండలంలోని పాల్వాయి గ్రామంలో మాల మహానాడు గ్రామ శాఖ అధ్యక్షునిగా కొలుకులపల్లి ఏడుకొండలు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొండలు మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను అధ్యక్షుడు ఎన్నుకున్నందుకు చాలా సంతోషం ఉంది. మన యూత్ ఎలాంటి అభివృద్ధి కార్యక్రమంలు చేపట్టిన విజయవంతం అవడానికి ముందు ఉండి నడిపిస్త అని అన్నారు.ఈ కార్యక్రమం లో సాల్వాది ప్రభాకర్,ఎర్ర వినయ్, నారీమల్ల యాదగిరి,భూతం యాదగిరి, గోగు శేఖర్, సల్వాది వినోద్ కుమార్, గోగు అంజనేయులు, కాశీమల్ల నగేష్, సల్వాది నగేష్, గెంటల వెంకటయ్య, మేడిపల్లి దశరథ, కొలుకులపల్లి వెంకటేశ్వర్లు, భూతం అశోక్, కొలుకులపల్లి రవి, కోలుకులపల్లి రమేష్ కొలుకులపల్లి నగేష్ భూతం వెంకటేష్ భూతం సీనయ్య మాదరి రమేష్ కోరే కృష్ణ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## మత్స్యశాఖ అధ్యక్షుడు గా పొన్నెబోయిన క్రాంతి కుమార్

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం నారాయణపురం గ్రామ మత్స్యశాఖ నూతన అధ్యక్షుడు గా పొన్నెబోయిన క్రాంతి కుమార్ ను నారాయణపురం గ్రామ మత్స్యశాఖ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారిని శాలువలతో, సన్మానించి ,శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామంలో మత్స్య కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తానని నారాయణపురం గ్రామ మత్స్యశాఖ నూతన అధ్యక్షుడు పొన్నెబోయిన క్రాంతి కుమార్ అన్నారు .రైతుబంధు వలె మత్స్యకారులకు పథకాన్ని అమలు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను అర్హులైన మత్స్యకారులకు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. తనకు మద్దతు తెలిపిన మత్స్యకార సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నెబోయిన సిద్ధుమల్లు,ఇండ్ల బుచ్చిరాములు,పొన్నెబోయిన బాలయ్య,ఇండ్ల పెద్దరాములు,ఇండ్ల కృష్ణ,పుచ్చులునర్సింహులు,పొన్నెబోయిన భాస్కర్,పొన్నెబోయిన యాదగిరిపొన్నెబోయిన రాజు,ఇండ్ల చిన్నరాములు,పొన్నెబోయిన చంటి, పొన్నెబోయిన బిక్షపతి,పొన్నెబోయిన నర్సింహులు,ఇండ్ల సిద్దులు,పొన్నెబోయిన చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడి

## జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండలం, కొడవటూరు సిద్దేశ్వర స్వామి టెంపుల్ డైరెక్టర్ మొద్దు భాస్కర్ జన్మదిన వేడుకలు బచ్చన్నపేట మండల కేంద్రంలో శాలువాతో సన్మానించి, కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పడమటి కేశ్వాపూర్ మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్, కొడవటూరు ఆలయ కమిటీ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి,బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కళ్లెం రమేష్, చిన్న రామన్ చర్ల గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మ కరుణాకర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అల్వాల రాజు, బొట్టు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల గెలుపు కోసం పని చేయాలి



### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం...

మన సాక్షి గొంతుక/మల్యాల,(నేరెళ్ళ శ్రీనివాస్ )మల్యాల మండలం రామన్నపేట గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం రామన్నపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన తదుపరి కార్యకర్తలకు ముఖ్య నాయకులకు స్థానిక ఎలక్షన్లలో గెలుపు కోసం దిశ నిర్దేశం చేశారు. సంక్షేమ పథకాలు అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.అలాగే నూక పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నులుగొండ భూమయ్య రైతు బీమా చెక్కు ఐదు లక్షల రూపాయలు శాసనసభ్యులు మేడిపల్లి సత్యం వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది..రామన్న పేట గ్రామానికి చెందిన నేరెళ్ల సాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం 5000/- రూపాయలు అందించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు..



### ఘనంగా ఈదులకంటి ప్రతాపరెడ్డి

## జన్మదిన వేడుకలు...

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు ,రాజకీయ చాణిక్యుడు, సామాజిక సేవ కార్యకర్త ఈదుల కంటి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు పాల్గొని శాలువలతో, సన్మానించి పుష్పగుచ్చం అందించారు. కేకులు కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈదులకంటి ప్రతాప్ రెడ్డి ప్రజా సేవకులు అని కొనియాడారు. గతంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని, వారి సేవ కార్యక్రమాలు ఇంకా రానున్న రోజుల్లో ఎన్నెన్నో చేయాలని కోరుకుంటున్నాం అని తెలియజేశారు. ఎమ్మెల్యే పల్లా సహకారంతో బిఆర్ఎస్ పార్టీ మండలంలో బలోపేతానికి వారు ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, సిద్ధిరాంరెడ్డి, అజీమ్, జావీద్ ,సుధాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, షబ్బీర్,బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ పడిగెల కర్ణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### శంకర్‌పల్లిలో డిగ్రీ చదువుతున్న

## బాలుడు అదృశ్యం




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి డిగ్రీ చదువుతున్న బాలుడు అదృశ్యమైన ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు పట్టణ పరిధి హనుమాన్ నగర్ కాలనీకి చెందిన వసంత్ కుమార్ (18) చందానగర్ లో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. జులై 29వ తేదీన ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్లాడు. బాలుడు కోసం చుట్టుపక్కల, బంధువుల ఇంట్లో ఎంత వెతికినా కనిపించకపోవడంతో బాలుడు తల్లి జులై 30న పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. బాలుడు ఎవరికైనా కనిపిస్తే ఈ నెంబర్‌లకు(9010498669)(9951664021) సమాచారం ఇవ్వాలన్నారు. బాలుడు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## గంజాయి మత్తులో యువకుల హాల్ చల్...

### 100 కు ఫోన్ చేసిన స్పందన కరువే

మేడిపల్లి/మన సాక్షి గొంతుకగంజాయి మత్తులో యువకులు వీరంగం సృష్టించి అడ్డుకున్న మీడియా ప్రతినిధులపై దాడికి యత్నించిన సంఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది.... శుక్రవారం సాయంత్రం సమయంలో మేడిపల్లి ప్రెస్ క్లబ్ సమీపంలో కొందరు యువకులు ప్రెస్ క్లబ్ సమీపంలో సిగరేట్ తాగుతుండగా ఇక్కడ తాగొద్దని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు హెచ్చరించగా అప్పటికే గంజాయి తాగిఉన్న యువకులు మీరేం ఏం చేయలేరు మేం లోకల్ మీరే ఎక్కడి నుండో వచ్చారు అంటూ దాడికి యత్నించగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తిరగబడడంతో సదరు యువకులు ద్వీ చక్ర వాహనాలు వదిలి వెల్లారు...యువకులు ఘర్షణకు దిగిన సమయంలో 100 కు ఫోన్ సమాచారం ఇస్తే అర్ధగంట అనంతరం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోవాడం కొసమేరుపు...